# చిన్నీ బిన్నీ ఆట - పాట

*రెండు జట్లుగా ఉజ్జీలు వేసుకుని, ఒకళ్ళకొకళ్ళు జట్టాపట్టీలు కట్టుకుని, ఎదురెదురుగా నిలబడి ఈ పాట పాడతారు అని శ్రీ నేదునూరి గంగాధరం గారు సెలవిస్తున్నారు.*

*1 వ జట్టు:*

*చిన్నీ బిన్నీ పిల్లుందా*
*సింగగౌరు పిల్లుందా*
*తాడే బేడే పిల్లుందా*
*జాల్లింగం పిల్లుందా*
*తామరసిరి మొగ్గలు*

*2 వ జట్టు:*

*చిన్నీ బిన్నీ పిల్లుంది*
*సింగగౌరు పిల్లుంది*
*తాడే బేడే పిల్లుంది*
*జాల్లింగం పిల్లుంది*
*తామరసిరి మొగ్గలు*

1 వ జట్టు:

భుజభుజ రేకుల పిల్లనిస్తారా?

బుజ్జారేకుల పిల్లనిస్తారా?

స్వామిగండం పిల్లనిస్తారా?

సౌభాగ్యవతి పిల్లనిస్తారా?

2 వ జట్టు:

భుజభుజ రేకుల ఏం నగలు?

బుజ్జా రేకుల ఏం నగలు?

స్వామిగండం ఏం నగలు?

సౌభాగ్యవతికి ఏం నగలు?

1 వ  జట్టు:

గుజుగుజు రేకుల జడకుచ్చులు

గుజ్జారేకుల రాగిడీ

స్వామిదనల చంద్రహారాలు

సహరాజులుమెచ వడ్డాణం

2 వ జట్టు:

దానిమ్మ పండుకు చాలవు

తామరమొగ్గకు చాలవు

చిట్టిలక్ష్మి కి చాలవు

శృంగార గౌరికి చాలవు

1 వ జట్టు:

చిన్నీ బిన్ని కట్నమేమీ?

సింగలగౌరీ కానుకేమీ?

తాడేబేడే ఏం లాంచనం?

నావలు జాల్లింగం

తామరసిరి మొగ్గలు

2 వ జట్టు:

చిన్నీ బిన్నీ వెయ్యేళు

సింగగౌరి నూటపదహార్లు

తాడే బేడే ఉంగ్రాలు

జాల్లింగం మురుగులు

తామరసిరి మొగ్గలు

*1 వ జట్టు:*

పసినిమ్మ పండుకు చాలవు
వరహాల కుప్పకు చాలవు
ముద్దు బాలునికి చాలవు
మోహనరూపునికి చాలవు
తామర మొగ్గల్లా !

ఇలా వధూవరుల కులగోత్రాలు, వయస్సులు, నగలు, కట్నాలు, కానుకలు అడుగుతూ, పెళ్ళి సంబంధం కుదుర్చుకుని, పెళ్ళి చేస్తున్నట్టుగా పాడుకుంటూ సాగిపోతూ ఉంటుంది ఈ జానపదం.